భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

- దీపారాధనతో కార్తీకశోభ
- ఆర్మూర్‌లో గిరి ప్రదక్షిణ
- తులసీవివాహాలు.. సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించిన భక్తులు


ఆలయ పూజారికి దీపదానం చేస్తున్న మహిళ


కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ బాలరాజేశ్వర స్వామి ఆలయంలో..

ఆర్మూర్‌టౌన్/మాక్లూర్/వేల్పూర్/కమ్మర్‌పల్లి/రుద్రూర్: కార్తీక పౌర్ణమిని భక్తులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలు కిటకిటలాడాయి. తులసీవివాహం, సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. మహిళలు ఉసిరి చెట్ల వద్ద ప్రత్యేకంగా దీపాలు వెలిగించి ఆలయాల్లో బ్రాహ్మణులకు దీపదానం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. లక్ష్మీనారాయణ మందిరం, వెంకటేశ్వర, లక్ష్మీనర్సింహ, నాగేలింగేశ్వర ఆలయాలతోపాటు సిద్దుల గుట్టపై భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు నవనాథ సిద్దుల గుట్టకు గిరి ప్రదక్షిణ చేశారు. శివాలయంలో శివపార్వతులకు అభిషేకం చేశారు. మాక్లూర్, వేల్పూర్, కమ్మర్‌పల్లి, బాల్కొండ, రుద్రూర్ మండలాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాక్లూర్ మండలం వల్లభాపూర్, అడవిమామిడిపల్లి శివాలయాలతోపాటు రుద్రూర్ మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి, వీరభద్ర స్వామి, పొతంగల్ బాలాజీ మందిరంలో మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల శివలింగం, ఓం ఆకారాల్లో దీపాలు వెలిగించారు. ముప్కాల్ మండలం రెంజర్లలో కాలినడకన ఊరేగింపుగా వెళ్లి గంగనీళ్లను తీసుకువచ్చారు. పవిత్రజలాలతో నరసింహస్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం చేశారు. నిర్వచారు. ఆలయాల్లో అన్నదానలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పలు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్‌లో గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు


రుద్రూర్ మండలం చిక్కడపల్లిలో తులసీపూజ..


పొతంగల్ బాలాజీ మందిరంలో..


ముప్కాల్ మండలం రెంజర్లలో గంగనీళ్లతో ఊరేగింపు..


ఆర్మూర్‌లో లక్ష్మీనారాయణులకు పూజలు..


ఉసిరిచెట్టు వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు


మాక్లూర్ మండలం మాదాపూర్‌లో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


వేల్పూర్ మండలం పడగల్‌లో..

క్లుప్తంగా

డీసీసీబీ వైస్ చైర్మన్ పూజలు



బాల్కొండ: మండలంలోని జలాల్‌పూర్‌లో ఉన్న రంగనాథుని ఆలయంలో డీసీసీబీ వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి తనవంతుగా రూ.5,116 రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.

సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి



మోర్తాడ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమేశ్ మహరాజ్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సామాజిక కుల గణనతో అన్నివర్గాలకు న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. సర్వే పూర్తి కాగానే రాష్ట్ర ప్రభుత్వం ఆయా కులాల వారీగా అందించాల్సిన సామాజిక రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగవాటాలను అందించాలని కోరారు.

వేల్పూర్‌లో సర్వే పరిశీలన



వేల్పూర్: మండల కేంద్రంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఎంపీడీవో బాలకిషన్ శుక్రవారం పరిశీలించారు. ఎన్యుమరేటర్లతో మాట్లాడి సర్వే వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక జీపీ కార్యదర్శి వినోద్, ఎన్యుమరేటర్లు ఉన్నారు.

సదస్సును విజయవంతం చేయండి



ఎడపల్లి(బోధన్): ఈనెల 18వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు. 58ఏళ్లు నిండిన వారికి పింఛన్లు ఇవ్వాలని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు ఆందోళన చేస్తామన్నారు. సమావేశంలో కాశ రవి, గూండ్ల నర్సయ్య, సాకలి రాజు, మరాఠి రాజు, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని పెర్కిట్ తోపాటు బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల్లోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెర్కిట్ సబ్‌స్టేషన్ పరిధిలోని మగ్గిడి, ఫత్తేపూర్, చేపూర్, పెర్కిట్, బాల్కొండ మండలంలోని జలాల్‌పూర్, బోదేపల్లి, ముప్కాల్ మండలం ముప్కాల్, వెంపల్లి, కొత్తపల్లి, నల్లూర్, మెండోరా మండలంలోని మెండోరా, పోచంపాడ్, వెల్కటూర్ గ్రామాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయ ఏర్పాడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎండీఎం కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి


మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి నూర్జహాన్

ఆర్మూర్‌టౌన్: బియ్యంలో పురుగులు ఉన్నాయనే నెపంతో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాల మధ్యాహ్న భోజన (ఎండీఎం)కార్మికులను తొలగించడం సరికాదని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రెస్ భవన్‌లో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. అకారణంగా ఎండీఎం కార్మికులను డిస్మిస్ చేసిన హెచ్ఎం వనజారెడ్డిని డిస్మిస్ చేయాలన్నారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులు వంట బంద్ చేసి ధర్నా నిర్వహిస్తారన్నారు. ఈనెల 18న ఆర్మూర్ తహసీల్ కార్యాలయం ముట్టడి, 21న చలో నిజామాబాద్ కలెక్టరేట్ విజయవంతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు శంకర్‌గౌడ్, నరేశ్, విఘ్నేశ్, సాయిలు, పల్లపు వెంకటేశ్, కుతాడి ఎల్లయ్య, మధ్యాహ్నభోజన కార్మికులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ఆర్మూర్‌టౌన్: ఈనెల 13న ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని పెర్కిట్ శివారులో ఉన్న ఓ దాబా వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడి సంబంధీకులు ఎవరూ రాకపోవడంతో ఏఎస్సై లక్ష్మణ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు అంత్యక్రియలు పూర్తి చేశారు.

విజయ డెయిరీ పాలను వినియోగించండి

బోధన్‌టౌన్(బోధన్): పాడిరైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న విజయ పాల డెయిరీ పాలను ప్రజలు వినియోగించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. పట్టణంలోని ఇరిగేషన్ అతిథి గృహంలో ఎమ్మెల్యే శుక్రవారం పాల ఏజెన్సీల నిర్వాహకులు, హోటళ్ల యజమానులు, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్తీ పాల వినియోగంతో క్యాన్సర్‌బారి పడే అవకాశం ఉందని, స్వచ్ఛమైన విజయ డెయిరీ పాలను వాడాలని సూచించారు. హోటళ్లు, ఇళ్లు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రైవేట్ హాస్టళ్లలో విజయ డెయిరీ పాలను వినియోగించాలన్నారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఉర్దూఘర్ నూతన కమిటీ నియామకం

బోధన్ పట్టణంలోని ఉర్దూఘర్, షాదీఖాన నూతన కమిటీని నియమించారు. ఈ మేరకు నియమానికి సంబంధించిన పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. అధ్యక్షుడిగా లియాఖత్ హుస్సేన్ (బాబా భై), కార్యదర్శిగా ఖుర్షిద్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా షేక్ వహీద్, సభ్యులుగా ఎజాజ్ హుస్సేన్, సయ్యద్ నసీర్ అలీ, ఫస్తక్ అజార్, సిరాజుద్దీన్, సహెరాబేగం, కన్వీనర్‌గా తహసీల్దార్ విఠల్ నియమితులయ్యారు.


ఉర్దూ ఘర్ కమిటీ నియామకపత్రాన్ని తాహెర్ హందాన్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

స్థల పరిశీలన

పట్టణంలోని వీరేశ లింగం పార్కులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి యోగాధ్యాన కేంద్రానికి స్థలాన్ని పరిశీలించారు. యోగా చేసే వారికి ఉపయోగపడేలా భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

ఘనంగా భీమన్న పండుగ


కబడ్డీ ఆడుతున్న ఆదివాసీ యువకులు

పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్‌లో ఆదివాసీ నాయకపోడ్ ఆరాధ్య దైవమైన భీమన్న కల్యాణాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భీమన్నదేవుడిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. 16వ వార్షికోత్సవం సందర్భంగా మేడిపల్లి గంగాధర్ జ్ఞాపకార్థం ఫ్రెండ్లీ కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్, జిల్లా సబ్ జైలర్ ఆనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబాగౌడ్, మేడిపల్లి గౌతమ్, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకపోడ్ చేపూర్ సంఘం అధ్యక్షుడు మేడిపల్లి గిరీశ్, రాటం భూమన్న, కుల పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చక్రేశ్వరాలయంలో లక్ష దీపోత్సవం

బోధన్ పట్టణంలోని శ్రీచక్రేశ్వర శివాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని లక్ష వత్తుల దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాగంణంలో హోమం, యజ్ఞం నిర్వహించారు. అనంతరం భక్తులు దీపారాధన చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. – బోధన్‌రూరల్


హోమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ దంపతులు, భక్తులు


ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

మతోన్మాద శక్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

ఆర్మూర్: మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ వంటి మతోన్మాద శక్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బీ.దేవరాం పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగులు, ప్రజలు ఉపాధి అవకాశాలు లేక సతమతమవుతుంటే ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు మతపరమైన ఎజెండాను ముందుకు తెస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రలను బహిర్గతం చేస్తూ ఈనెల 17న జిల్లా కేంద్రంలోని ప్రెస్ కబ్‌లో తెలంగాణలోని 10 కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మాస్‌లైన్ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్, నాయకులు ముత్తన్న, ఎం.నరేందర్, రాజన్న, అనిల్ కుమార్, తూర్పాటి శ్రీనివాస్, మనోజ్, బట్టు రవి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

■ వైభవంగా ఆలయ వార్షికోత్సవం



కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో షిర్డీసాయి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తికి మహాభిషేకం, హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు బద్దం గంగారెడ్డి, ఎనుగందుల శశిధర్, పోలేపల్లి లచ్చయ్య, నందగిరి దయానంద్, వూట్నూర్ రవిగౌడ్, పసుపుల రాజేందర్, పోతు మురళి, క్యాతం దత్తు తదితరులు పాల్గొన్నారు.

■ కనులపండువగా కల్యాణోత్సవం



రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వర స్వామి ఆలయంలో రుక్మిణీపాండురంగ కల్యాణోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పండరీపూర్ సాంప్రదాయాన్ని అనుసరించి ఆశ్వీయుజ పౌర్ణమి నుంచి ఆలయ అర్చకులు కులకర్ణి రామశర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రతిరోజూ తెల్లవారు జామున కాకడ హారతి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత ఇరవై ఏళ్లుగా ఈ సాంప్రదాయం కొనసాగుతోందని కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం తెలిపారు. భక్తులకు శనివారం అన్నదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్రహ్మణోత్తములు నారాయణరావ్, పవన్‌శర్మ, మాజీ ఎంపీపీ సుజాత, ఆలయ కమిటీ సభ్యులు విజయ్, ఎంలాలేందర్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

■ కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో నిర్మించిన అయ్యప్ప స్వామి, సాయిబాబా దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అయ్యప్ప నామస్మరణతో కోటగిరి పరిసరాలు మారుమోగాయి. భక్తులుకు అన్నదానం చేశారు. శనివారం నిర్వహించే యాగశాల ప్రవేశానికి సర్వం సిద్ధం చేశారు. ఆదివారం మహాసుదర్శన హోమం, మహా చండీహోమం, సోమవారం యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం, తొలి కేరళ సంప్రదాయ తాంత్రిక మహా పడిపూజ, పుష్పాభిషేకం కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు వివరించారు.

యోగా ఇన్‌స్ట్రక్టర్లకు సన్మానం



రుద్రూర్: ఆరోగ్య కరమైన జీవితానికి యోగ అవసరమని చాటి చెప్పి, పలువురిని యోగ శిక్షకులుగా తీర్చిదిద్దడంలో డాక్టర్ మహజన్ విశ్వనాథ్ కృషి ఎంతో ఉందని వర్ని మండల విద్యాధికారి దుర్కి సాయిలు అన్నారు. డీఎస్సీలో ఉద్యోగం సాధించిన డాక్టర్ విశ్వనాథ్ మహాజన్‌ను రుద్రూర్ మండల కేంద్రంలో శుక్రవారం పతంజలి యోగ సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ యోగా మీడియా ఇన్‌చార్జిగా విశ్వనాథ్ మహాజన్ యోగా ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం చేసి ఎంతో మందికి పరిచయం చేశారని కొనియాడారు. తను స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించి మరో నలుగురు ప్రభుత్వ సంస్థల్లో యోగ ట్రైనర్లుగా నియామకం కావడంలో మహాజన్ కృషి ఎంతో ఉందని అభినందించారు. యోగా ఇన్‌స్ట్రక్టర్లు ఇందూరు జ్యోతి, డి సతీశ్, ఉప్పు అశోక్, స్రవంతిని సన్మానించారు. కార్యక్రమంలో భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ మండల అధ్యక్షుడు కేవీ మోహన్, ప్రకృతి యోగ తెలంగాణ కార్యదర్శి సాయిలు, పతంజలి యోగా సమితి అధ్యక్షుడు నూతిపల్లి బాలరాజ్, యోగా ఇన్‌స్ట్రక్టర్లు, పతంజలి యోగా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – మట్కా(తెలుగు) -9.40; లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.05 7.35 - క (తెలుగు) -4.20; అమరన్(తెలుగు) - 10.50
- స్క్రీన్-2 – డమ్మీ మూవీస్ -3.00 5.30 8.00 10.30
- స్క్రీన్-3 – కంగువ (తెలుగు)-12.00 3.20 6.40 10.00
- స్క్రీన్-4 – అమరన్(తెలుగు)-11.30; మట్కా(తెలుగు)-3.00,6.25,9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 మట్కా (తెలుగు)-10.25,4.35, 10.40; లక్కీ భాస్కర్(తెలుగు)-1.40,7.35
- స్క్రీన్-3 అమరన్(తెలుగు)-1.25 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 కంగువ 3డీ (తెలుగు)-9.30,12.50, 4.10,7.30,10.50
- స్క్రీన్-2 మట్కా(తెలుగు)-12.10,3.35,7.00, 10.25
- స్క్రీన్-3 అమరన్(తెలుగు)- 9.50; సింగం అగైన్ (హిందీ)-1.20; లక్కీ భాస్కర్ -4.30,7.45,11.00
- స్క్రీన్ -4 భూల్ భులయ్యా (హిందీ)=12.35; క(తెలుగు)-4.00; అమరన్(తెలుగు)-7.15 10.45

- లలితామహల్ దేవర పార్ట్-1 (తెలుగు)
- దేవి మట్కా (తెలుగు)
- నటరాజ్ అమరన్ (తెలుగు)
- విజయ్ కంగువ 3డీ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,100	వెండి(కిలో)	93,000
22 క్యారెట్స్	71,132		

– నిజామాబాద్ బిజినెస్

గోదావరి తీరానికి పోటెత్తిన భక్తులు


పుష్కర క్షేత్రంలో గోదావరికి హారతి ఇస్తున్న పండితులు, భక్తులు

రెంజల్(బోధన్): కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కందకుర్తి త్రివేణి సంగమ పుష్కరక్షేత్రానికి భక్తులు శుక్రవారం పోటెత్తారు. ఉమ్మడి జిల్లాకు చెందిన వారితోపాటు మహారాష్ట్ర నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి గోదావరి పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తెప్పలు వదిలారు. పుష్కరక్షేత్రంలోని నాలుగు ఘాట్లు భక్తులతో కిటకిటలాడాయి. పురాతన శివాలయం నీటమునగడంతో ఒడ్డున ఉన్న పుష్కరరాజ్ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాం త్యాగి మహారాజ్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు ఉపవాస దీక్షలను విరమించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా గంగాహారతి ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.


నది ఒడ్డున శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు


పుష్కరక్షేత్రంలోని ఘాట్లపై భక్తుల సందడి

కార్పొరేషన్‌ల ప్రతినిధులకు సన్మానం


వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగును సన్మానిస్తున్న నాయకులు


నూడా చైర్మన్ కేశ వేణును..

మోర్తాడ్: రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణును ఏర్గట్ల మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. గడుగు గంగాధర్, కేశ వేణును సన్మానించిన వారిలో మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శివన్నోల్ల శివకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ దేవారెడ్డి, నాయకులు కొక్కెర గంగాధర్ తదితరులున్నారు.